## పంటలు ఎండిన రైతులకు పరిహారం అందించాలి

● బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సీతయ్య



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సీతయ్య

తుంగతుర్తి, మార్చి 18 : కేసీఆర్ ప్రభుత్వ హయాంలో పచ్చని పైర్లతో అలరారిన పొలాలు నేడు సాగునీరు లేక ఎండిపోతున్నాయని, ప్రస్తుతం పంటలు ఎండిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం పరిహారం అందించాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు సాగు చేసిన వరి పంటలకు సాగునీరు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. ఏప్రిల్ 10 వరకు సాగునీరు ఇచ్చి ఎండుతున్న పంటలను కాపాడాలని, ఎండిన పంటలకు ఎకరాకు రూ.25 వేల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డికి ఇతరులను తమ పార్టీలోకి చేర్పించుకునే శ్రద్ధ ప్రజా సంక్షేమంపై లేదన్నారు. సమావేశంలో జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, వైస్ ఎంపీపీ శ్రీశైలంయాదవ్, యూత్ అధ్యక్షుడు పొగుల శ్రీకాంత్‌రెడ్డి, గ్రంథాలయ మాజీ చైర్మన్ గోపగాని రమేశ్, వెంకన్న పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

● వైద్యాధికారి పుష్పలత



వేపలసింగారంలో ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారులు

హుజూర్‌నగర్‌రూరల్, మార్చి 18 : సీజల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి పుష్పలత సూచించారు. సోమవారం మండలంలోని వేపలసింగారం గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 32 మంది నుంచి రక్త నమూనాలను సేకరించి టీ హబ్‌కు పంపినట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ కల్యాణి, పంచాయతీ కార్యదర్శి గిరిజా కుమారి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు చెల్లించాలని వినతి



ఎంపీడీఓకు వినతిపత్రం అందిస్తున్న సీఐటీయూ నాయకులు, కార్మికులు

మఠంపల్లి, మార్చి 18 : మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న సిబ్బందికి 10 నెలలుగా వేతనాలు అందక పోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వెంటనే వారికి వేతనాలు అందించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీఓ జానకిరాములుకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు సయ్యద్ రన్ మియా మాట్లాడుతూ పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించడంతో పాటు ఇన్సూరెన్స్ మంజూరు చేయాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో గ్రామ పంచాయతీ కార్మికులు ఇంటి రవి, మైసయ్య, కోళ్ల గురవారెడ్డి, దేవాదానం, సంతోషి, ఎం.సైదులు, సైదానాయక్, ఏసు, రహీం, సైదానాయక్, వెంకటయ్య, పాండునాయక్ పాల్గొన్నారు.

## నాగుబండీనగర్‌లో ప్రత్యేక పూజలు



పూజల్లో పాల్గొన్న భక్తులు

కోదాడటౌన్, మార్చి 21: పట్టణ ప్రధాన రహదారిపై నాగుబండి నగర్‌లో రామాలయ పునఃనిర్మాణంలో భాగంగా ఏర్పాటు చేసిన యాగశాలలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన శాస్త్రీయ సంగీత కార్యక్రమం అలరించింది. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్‌ను కలిసిన జాన్‌పహాడ్ ముతవల్లీలు



మంత్రి ఉత్తమ్‌కు బొకే అందిస్తున్న దర్గా ముతవల్లీలు ముబీన్, సాలార్

బొడ్రాయిబజార్, మార్చి 18 : రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని ఆదివారం రాత్రి జాన్‌పహాడ్ దర్గా ముతవల్లీలు మహ్మద్ ముబీన్, మహ్మద్ సాలార్ కలిశారు. వారిని ముతవల్లీలుగా నిర్ధారిస్తూ ఇటీవల కోర్టు తీర్పు ఇవ్వడంతో వారు మంత్రిని హైదరాబాద్‌లో కలిసి పుష్పగుచ్ఛాలు అందించారు. జాన్‌పహాడ్ దర్గాను సందర్శించాలని, దర్గా అభివృద్ధిలో సహకరించాలని కోరారు. ఎండీ ఖాలేద్ అహ్మద్, మహ్మద్ జమాల్, హుస్సేని, మహ్మద్ గౌస్, గౌస్‌బాబా ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

FLAT FOR SALE
★ Ready to Move: Hayathnagar Near Vijayawada Highway Beside Bus Stop Sup. Luxurious 3BHK Flats, 2 Side 30' Rd. Ph: 9247326642 / 9849801477.
NT-327957

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059
మిర్యాలగూడ : 9182777059

# ప్రశాంతంగా టెన్త్ పరీక్షలు షురూ

● పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు
● కేంద్రాలను తనిఖీ చేసిన ఉన్నతాధికారులు



మఠంపల్లి : సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల పరీక్ష కేంద్రం వద్ద పదో తరగతి విద్యార్థులు



సూర్యాపేట : జిల్లా కేంద్రంలోని పరీక్ష కేంద్రం వద్ద రూం అలాట్‌మెంట్‌ను చూసుకుంటున్న విద్యార్థులు

సూర్యాపేట రూరల్, మార్చి 18 : పదో తరగతి పరీక్షలు జిల్లా వ్యాప్తంగా సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు పరీక్ష కొనసాగింది. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు అరగంట ముందుగానే చేరుకున్నారు. పరీక్ష కేంద్రాల్లో తాగునీటి వసతి, వైద్య సదుపాయాలను అందుబాటులో ఉంచారు. కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు. సోమవారం తెలుగు పరీక్షకు మండలంలోని ఎండ్లపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల కేంద్రంలో 137 విద్యార్థులకు గానూ అందరూ హాజరైనట్లు ఎంఈఓ శైలజ తెలిపారు.

మేళ్లచెర్వు: మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్, అభ్యాస్, కృషి విద్యాలయంలోని రెండు సెంటర్లలో 690 మంది విద్యార్థులకు గానూ 688 మంది పరీక్షకు హాజరైనట్లు ఎంఈఓ సైదానాయక్ తెలిపారు.

మఠంపల్లి : మండల కేంద్రంలోని మూడు సెంటర్లలో 465 మంది విద్యార్థులకు గానూ 464 మంది హాజరైనట్లు ఎంఈఓ తెలిపారు.

నేరేడుచర్ల : పట్టణంలోని జడ్పీహెచ్ఎస్, శ్రీవాణి, ప్రగతి పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాల్లో మొత్తం 639 మంది విద్యార్థులు పది పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 638 మంది హాజరయ్యారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు.

గరిడేపల్లి : మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్, కేజీబీవీ పరీక్ష కేంద్రాల్లో 208 మంది విద్యార్థులకు గారూ అందరూ హాజరైనట్లు సీఎస్‌లు బాలు, పి.సత్యనారాయణరెడ్డి తెలిపారు. పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

కోదాడ రూరల్ : కోదాడ పట్టణంలోని 10 సెంటర్లలో మొత్తం 2,261 మందికి గానూ 2,255 మంది విద్యార్థులు హాజరైనట్లు ఎంఈఓ సలీం షరీఫ్ తెలిపారు.

మునగాల : మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 128 మంది పరీక్ష రాయాల్సి ఉండగా 126 మంది, న్యూప్రజ్ఞ పాఠశాలలో 139 మందికి గానూ 138 మంది హాజరైనట్లు అధికారులు తెలిపారు. ఏఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి బందోబస్తు పర్యవేక్షించారు.

మోతె : మోతె పరీక్ష కేంద్రంలో 108 మంది విద్యార్థులకు గానూ అందరూ, మామిళ్లగూడెం కేంద్రంలో 83 మందికి గానూ 82 మంది హాజరైనట్లు అధికారులు తెలిపారు.

అనంతగిరి : మండల కేంద్రంలోని త్రిపురవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 89 మంది విద్యార్థులకు గానూ అందరూ హాజరైనట్లు ఎంఈఓ షలీం షరీఫ్ తెలిపారు.

చివ్వెంల : మండల కేంద్రంతో పాటు జి తిరుమలగిరిలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో 309 మంది విద్యార్థులకు గానూ ముగ్గురు గైర్హాజరైనట్లు ఎంఈఓ కే గోపాల్ రావు తెలిపారు.

పెన్‌పహాడ్ : స్థానిక ఎంపీపీఎస్ పరీక్ష కేంద్రంలో 95మందికి అందరూ, జడ్పీహెచ్ఎస్ పరీక్ష కేంద్రంలో 230 మంది విద్యార్థులకు గానూ ఇద్దరు విద్యార్థులు గైర్హాజరైనట్లు ఎంఈఓ నకిరేకంటి రవి తెలిపారు. ప్రత్యేకాధికారి రాములు, తాసీల్దార్ మహేందర్‌రెడ్డి, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావు పరీక్ష కేంద్రాలను సందర్శించారు. ఎస్ఐ రవీందర్ బందోబస్తు నిర్వహించారు.

ఆత్మకూర్.ఎస్ : మూడు పరీక్ష కేంద్రాల్లో 357 మందికి 355 మంది విద్యార్థులు హాజరు కాగా ఇద్దరు గైర్హాజరైనట్లు ఎంఈఓ ధారాసింగ్ తెలిపారు. ప్రత్యేకాధికారి నాగేశ్వరశర్మ, తాసీల్దార్ వినోద్‌కుమార్ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. ఎస్ఐ సైదులుగౌడ్ భద్రతను పర్యవేక్షించారు.

తిరుమలగిరి మార్చి 18 : స్థానిక జడ్పీహెచ్ఎస్‌లో 240 మంది, ఫాతిమా పాఠశాలలో 200, కృష్ణవేణి పాఠశాలలో 200 మందికి 199 మంది హాజరైనట్లు ఎంఈఓ శాంతయ్య తెలిపారు.

## 'రహదారులకు నిధుల మంజూరు హర్షణీయం'

పాలకవీడు, మార్చి18 : మండలంలోని పలు గ్రామాల్లోని రోడ్ల అభివృద్ధికి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రూ. 6.50 కోట్లు మంజూరు చేయడంపై జడ్పీటీసీ మాలోతు బుజ్జీ మోతీలాల్‌నాయక్ సోమవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. బెట్టెతండా నుంచి శూన్యపహాడ్ బీటీరోడ్డు నిర్మాణానికి రూ. 3.5 కోట్లు, మూసీ ఒడ్డు సింగారం నుంచి రోళ్లవారిగూడెం రోడ్డుకు రూ.1.80 కోట్లు, ఈ రోడ్డులోనే కల్వర్టు నిర్మాణానికి రూ.10 లక్షలు, రాఘవాపురం నుంచి అలింగాపురం రోడ్డుకు రూ.కోటి, బెట్టెతండాలో మూసీ నది వెళ్లే రహదారిలో కల్వర్టు నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. మండల అభివృద్ధికి కృషి చేస్తున్న మంత్రి ఉత్తమ్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## అన్యాక్రాంతమైన అటవీ భూములను కాపాడాలి

### సీపీఐ జిల్లా నాయకుడు ధనుంజయనాయుడు



మాట్లాడుతున్న సీపీఐ నాయకుడు ధనుంజయనాయుడు

పాలకవీడు, మార్చి18 : మండలంలో అన్యాక్రాంతమైన అటవీ భూములను కాపాడాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయనాయుడు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం మండలంలోని గుండ్లపహాడ్ గ్రామంలో జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని పలు గ్రామాల్లో విచ్చలవిడిగా అటవీ భూమి ఆక్రమణకు గురైందని తెలిపారు. ప్రభుత్వం స్పందించి ఆక్రమణలను గుర్తించి భూమిని స్వాధీనం చేసుకోవాలని, పోడు భూములు సాగు చేసుకొంటున్న రైతులకు పట్టాలు అందించాలని డిమాండ్ చేశారు. పోడు రైతులందరికీ హక్కుపత్రాలు అందించి వారికి రైతుబంధు, రైతుబీమా వర్తింపజేయాలని కోరారు. సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి ముల్ల జానయ్య, నాయకులు పున్నయ్య, వెంకటయ్య, రామన్న, వెంకన్న, నర్సయ్య, తులసీరామ్, పాండు పాల్గొన్నారు.

## 'రజక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి'

నేరేడుచర్ల, మార్చి 17 : రాష్ట్రంలో రజక కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని రజక సంఘం జిల్లా నాయకుడు చిలకరాజు శ్రీను కోరారు. సోమవారం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమాజంలో అత్యంత వెనుకబడిన రజకులను ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అనేక రాష్ట్రాల్లో రజకులను ఎస్సీ జాబితాలో చేర్చారని, మన రాష్ట్రంలో కూడా అదే విధంగా అమలు చేయాలని కోరారు. ఆయన వెంట నాయకులు కొమ్మరాజు వెంకట్, చిలకరాజు సైదులు, సట్టు వీరయ్య, వినయ్, నాగరాజు, నాగమణి, నాగలక్ష్మి ఉన్నారు.

## మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలి

● ఏపీఎం కర్ణాకర్



సమావేశంలో మాట్లాడుతున్న ఏపీఎం కర్ణాకర్

నూతనకల్, మార్చి 18 : బ్యాంకులు, స్త్రీనిధి ద్వారా తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలని సెర్ప్ ఏపీఎం కర్ణాకర్ సూచించారు. సోమవారం స్థానిక వెలుగు కార్యాలయంలో మహిళా సంఘాల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళా సంఘాలు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలన్నారు. సుమారు 15 నుంచి 20 మంది సభ్యులు కలిసి రైతు మిత్ర సంఘాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. సమావేశంలో సిబ్బంది నాగార్జున్‌రెడ్డి, ముత్తయ్య, మల్లేశ్, గీత పాల్గొన్నారు.

## అర్వపల్లి మండలాభివృద్ధికి కృషి చేయాలి

● ఎంపీపీ రేణుక




సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ రేణుక

అర్వపల్లి, మార్చి 18 : అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసి మండలాభివృద్ధికి కృషి చేయాలని ఎంపీపీ మన్నె రేణుక్షా లక్ష్మీనర్సయ్యయాదవ్ అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ఆమె అధ్యక్షత వహించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా చూడాలన్నారు. వేసవిలో గ్రామాల్లో మంచి నీటి ఎద్దడి ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు. సమావేశంలో ఎంపీడీఓ సందీప్‌కుమార్, పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మోతెను కరువు మండలంగా ప్రకటించాలని ధర్నా




తాసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

మోతె, మార్చి 18 : మోతెను కరువు మండలంగా ప్రకటించి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరుతూ సీపీఎంఎల్ న్యూడెమోక్రసీ, అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో సోమవారం తాసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి కునుకుంట్ల సైదులు మాట్లాడుతూ ఎస్సారెస్పీ కాల్వ నీటిని చివరి ఆయకట్టు వరకు అందించి ఎండిపోయిన చెరువులు, కుంటలను నింపాలని డిమాండ్ చేశారు. నీటి ఎద్దడి కారణంగా ఎండిపోయిన వరి పొలానికి ఎకరాకు 25వేల పరిహారం అందించాలని, ధాన్యం క్వింటాకు రూ. 500 బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేయాలన్నారు. అనంతరం తాసీల్దార్ సంఘమిత్రకు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు కాకి మోహన్‌రెడ్డి, ఎర్రబోయిన లింగన్న, పొడపంగి ముత్తన్న, షేక్ అబ్బాస్‌అలీ, ఈదయ్య, బాలాజీ, రైతులు పాల్గొన్నారు.

## మేళ్లచెర్వు పంచాయతీ రికార్డుల పరిశీలన

మేళ్లచెర్వు, మార్చి18 : స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయాన్ని డీఎల్పీఓ యాదగిరి సోమవారం సందర్శించి రికార్డులను పరిశీలించారు. పంచాయతీ పరిధిలో ఓ పరిశ్రమ పన్ను చెల్లింపుల్లో అక్రమాలకు పాల్పడుతుందంటూ ఫిర్యాదు మేరకు కలెక్టర్ ఆదేశాలతో ఆయన విచారణ జరిపారు. అంతకుముందు ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగింపజేశారు. ఆయన వెంట ఈఓ నాగేంద్రబాబు ఉన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం



బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు

అర్వపల్లి, మార్చి 18 : మండలంలోని బొల్లంపల్లి గ్రామానికి చెందిన గద్దగూటి జానయ్య, ఆయన కుమారుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. విషయం తెలుసుకున్న జానయ్య స్నేహితులు (2000-2001 విజ్ఞాన్ పాఠశాల పదో తరగతి పూర్వ విద్యార్థులు) సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. రూ.80వేల ఆర్థిక సాయాన్ని అందించారు.

## పాస్టర్స్ ఆత్మీయ సమ్మేళనం



మాట్లాడుతున్న జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బిషప్ దుర్గం ప్రభాకర్

బొడ్రాయిబజార్, మార్చి 18 : జిల్లా కేంద్రంలోని శాంతినగర్ బేతెస్థ మినిస్ట్రీస్‌లో సోమవారం నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్, జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పాస్టర్ సీహెచ్.డేవిడ్, జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు బిషప్ దుర్గం ప్రభాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పాస్టర్స్ ఫెలోషిప్ గౌరవాధ్యక్షుడు డాక్టర్ పి.జాన్‌మార్క్, నియోజకవర్గ అధ్యక్షుడు జలగం జేమ్స్, పట్టణ అధ్యక్షుడు ఇంజమూరి గాబ్రియేల్, డాక్టర్ ఆజర్య, జె.డేవడ్‌నాయక్, ఇరుగు సంసోన్, డేవిడ్ బొందుగుల, డాక్టర్ జి.శాంతయ్య, బి.ప్రశాంత్, డి.లాకునాయక్, జోయల్, గుగులోతు బాలాజీనాయక్, పాస్టర్లు పాల్గొన్నారు.

## మైనార్టీ కార్పొరేషన్ వైస్ చైర్మన్‌కు శుభాకాంక్షలు



వైస్ చైర్మన్ జబ్బార్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీసర్పంచ్ పార సీతయ్య

కోదాడ రూరల్, మార్చి18: రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ వైస్ చైర్మన్‌గా నియమితులైన కోదాడ పట్టణానికి చెందిన ఎస్‌కే. జబ్బార్‌ను సోమవారం ఆయన నివాసంలో పలువురు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కోదాడ మాజీ సర్పంచ్ పార సీతయ్యతో పాటు బాల్‌రెడ్డి, పాలూరి సత్యనారాయణ, సైదానాయక్, వెంకట్రావ్, యాకూబ్, చింతలపాటి శేఖర్ పుష్పగుచ్ఛం అందించి అభినందించారు.

## చివ్వెంలలో పోలీసుల కవాతు




బండమీది చందుపట్లలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

చివ్వెంల, మార్చి18 : మండల కేంద్రంతో పాటు బండమీది చందుపట్ల గ్రామంలో సోమవారం ప్రత్యేక పోలీసు బలగాలు కవాతు నిర్వహించాయి. ఈ సందర్భంగా ట్రైనీ ఐపీఎస్ అధికారి రాజేశ్ మీనా మాట్లాడుతూ రాబోవు పార్లమెంట్ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఐ బి. వెంకట్‌రెడ్డి, పోలీసులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ట్రాఫిక్ అసిస్టెంట్ మేనేజర్‌గా సైదులు



సైదులును అభినందిస్తున్న నాయకులు

సూర్యాపేట అర్బన్, మార్చి 18 : ఆర్టీసీ సూర్యాపేట డిపో అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్‌గా సైదులు సోమవారం బాధ్యతులు చేపట్టారు. ఆయనను ఐఎన్‌టీయూసీ డిపో సెక్రటరీ పనస మధుసూదన్, వీరయ్య పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట కృష్ణ, వెంకన్న, వెంకటేశ్వరర్లు, భాస్కర్ ఉన్నారు.

## అక్రమంగా మట్టి తరలిస్తున్న వారిపై కేసు

మఠంపల్లి, మార్చి 18 : అక్రమంగా మట్టిని తరలిస్తున్న వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రామాంజనేయులు తెలిపారు. సోమవారం మండలంలోని గుండ్లపల్లి శివారులో గల కృష్ణానది ఒడ్డున అనుమతులు లేకుండా మట్టిన త్రవ్వి టిప్పర్‌లలో తరలిస్తున్నారనే సమాచారంతో ఘటనా స్థలానికి వెళ్లి చైన్ మిషన్‌తో పాటు మూడు టిప్పర్‌లను స్వాధీనం చేసుకున్నారు. మట్టిని తరలిస్తున్న రఘునాథపాలెం గ్రామానికి చెందిన దేవపంగు రవితో పాటు మరో ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## విద్యుదాఘాతంతో మహిళ మృతి

పాలకవీడు, మార్చి18: మండలంలోని కల్మటితండా గ్రామానికి చెందిన రూపావత్ లలిత(32) సోమవారం విద్యుదాఘాతంతో మృతి చెందినట్లు ఎస్ఐ లక్ష్మీనర్సయ్య తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. లలిత ఇంటికి విద్యుత్ సరఫరా కోసం ఏర్పాటు చేసిన సర్వీస్ వైరు తెగి కింద పడింది. దానిని గమనించకుండా ఆమె వైరును తగలడంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలికి భర్త, కుమారుడు ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## వ్యక్తి అనుమానాస్పద మృతి

పెన్‌పహాడ్, మార్చి 18 : వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన మండలంలోని అన్నారం బ్రిడ్జి గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. ఎస్ఐ రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం.. మిర్యాలగూడం మండలం బొర్రాయిపాలెం అన్నారం గ్రామానికి చెందిన ఆవుల కోటయ్య(51) పెన్‌పహాడ్ మండలం అన్నారంబ్రిడ్జి గ్రామానికి చెందిన పర్వతం చంద్రయ్య వద్ద రూ.లక్ష అప్పుగా తీసుకున్నాడు. బాకీ తీర్చేందుకు చంద్రయ్య వద్ద పాలేరుగా పని చేస్తున్నాడు. సోమవారం గ్రామ శివారులోని వేప చెట్టుకు ఉరేసుకొని మృతి చెంది కనిపించాడు. కోటయ్య మృతికి చంద్రయ్యే కారణమని పేర్కొంటూ మృతుడి బంధువులు ఆందోళన నిర్వహించారు. మృతుడి కుమారుడు శేఖర్ ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కొడుకులు ఉన్నారు.

PUBLIC NOTICE

ఇందుమూలముగా నా క్లయింటు M/s Shriram Finance Limited, Thirumalagiri బ్రాంచి వారు ఇచ్చిన బోగోట్టా ప్రకారము యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్థిరాస్థిని రిజిష్టరు తనఖా చేయించుకొని **శ్రీ/శ్రీమతి ఏనుగుల నాగన్న, తండ్రి: కొమరయ్య గారికి** ఋణము యిచ్చుటకు నిర్ణయించుకొన్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూలు స్థిరాస్థిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు, చార్జీలు, క్లయిములు, తనఖాలు, అగ్రిమెంటు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న ఎడల నేటి నుండి (7) ఏడు దినములలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా క్లయింటు భాద్యులు కారు.

**SCHEDULE OF THE PROPERTY**

జిల్లా-రిజిష్ట్రార్ నల్లగొండ, సబ్-రిజిష్ట్రార్ సూర్యాపేట వారి జ్యూరిసడిక్షనులోనూ, జిల్లా పరిషత్ సూర్యపేట, మండలపరిషత్ తిరుమలగిరి, గ్రామపంచాయతి బోర్డు తొండ, రెవెన్యూ గ్రామం తొండ శివారు నందు గల సర్వే నెం. 449లో ఖాళీస్థలము విస్తీర్ణం 242.00 చ.గ.లు సరియగు 202.35 చ.మీ.లలో గల ఖాళీస్థలము తొర్రూరు రోడ్డుకు యుండి ఈ దిగువ హద్దులు కలిగియున్నది. హద్దులు: ఉత్తరం: వేల్పుల లింగయ్య గారి భూమి, దక్షిణం: బయ్యం లింగమల్లు గారి స్థలము, తూర్పు: లోగా 20 అడుగుల రోడ్డు ప్రస్తుతం తొర్రూరు రోడ్డు, పడమర: ఏనుగుల యాదమ్మ గారి స్థలము.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HANAMKONDA, Warangal. Cell: 9849365117

PUBLIC NOTICE

ఇందుమూలముగా నా క్లయింటు M/s Shriram Finance Limited, Thirumalagiri బ్రాంచి వారు ఇచ్చిన బోగోట్టా ప్రకారము యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్థిరాస్థిని రిజిష్టరు తనఖా చేయించుకొని **శ్రీ/శ్రీమతి వనగండ్ల రమేష్, తండ్రి: కొండయ్య గారికి** ఋణము యిచ్చుటకు నిర్ణయించుకొన్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూలు స్థిరాస్థిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు, చార్జీలు, క్లయిములు, తనఖాలు, అగ్రిమెంటు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న ఎడల నేటి నుండి (7) ఏడు దినములలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా క్లయింటు భాద్యులు కారు.

**SCHEDULE OF THE PROPERTY**

జిల్లా-రిజిష్ట్రార్ నల్లగొండ, సబ్-రిజిష్ట్రార్ సూర్యాపేట వారి జ్యూరిసడిక్షనులోనూ, జిల్లా పరిషత్ సూర్యపేట, తిరుమలగిరి మున్సిపల్ రికార్డులలో ఇ.నెం. 5-198/1గా నమోదైయున్నట్టి ఇంటి విస్తీర్ణం 199.75 చ.గ.లు సరియగు 167.01 చ.మీ.లలో ఆర్.సి.సి. కట్టుబడి విస్తీర్ణం 100.00 చ.అ.లు నిర్మించబడినట్టి ఇల్లు బ్లాకు-5లో చేరి ఎస్.సి కాలనీ రెసిడెన్షియల్ ఏరియాలో కలిగి ఈ దిగువ హద్దులు కలిగియున్నది. హద్దులు: ఉత్తరం: మల్లెపాక శ్రీనివాస్ గారి ఇల్లు, దక్షిణం: 13 అడుగుల రోడ్డు, తూర్పు: పేరాల యాదగిరి గారి ఇల్లు, పడమర: 18 అడుగుల రోడ్డు.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HANAMKONDA, Warangal. Cell: 9849365117